

తూంకుంటలో క్యూలైన్



జవహర్‌నగర్‌లో పోలింగ్ కేంద్రాల వద్ద ఏజెంట్ల సందడి



రాయిలాపూర్‌లో పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు



అత్వెల్లిలో ఓటు వేసిన అఖిల పక్షనాయకులు



ఓటర్లకు స్లిప్పులు ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు



బోడుప్పల్‌లో..
ఓటు వినియోగించుకున్న వజ్రేష్‌యాదవ్



గౌతంనగర్‌లో ఓటర్ సరళిని పరిశీలిస్తున్న
ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత



మేడ్చల్‌లో నాయకులతో మాట్లాడుతున్న
బీఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



మేడ్చల్‌లో నాయకులతో మాట్లాడుతున్న
కాంగ్రెస్ నాయకుడు వజ్రేష్‌యాదవ్



గుండ్లపోచంపల్లిలో నాయకులతో మాట్లాడుతున్న
కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి



చీర్యాల గ్రామంలో ఓటు వినియోగించుకున్న
ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ తదితరులు



ఎదులాబాద్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న
రాచకొండ సీపీ తరుణ్ జోషి



నారపల్లిలోని పోలింగ్ కేంద్రంలో
ఓట్లు వేసి తిరిగి వెళ్తున్న మహిళలు



పూడూర్‌లో ఓటు వేసేందుకు
పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



నాగారం మున్సిపాలిటీలో ఓట్లు వేసేందుకు
పోలింగ్ స్టేషన్ వద్ద క్యూలో నిల్చున్న ఓటర్లు

మధ్యాహ్నం వరకు చురుగ్గా..
తర్వాత మందకొడిగా..

- నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్
- అక్కడక్కడా మొరాయించిన ఈవీఎంలు
- ఓటును వినియోగించుకున్న వీఐపీలు

మేడ్చల్ జోన్ బృందం: మేడ్చల్ నియోజకవర్గంలో పార్ల మెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు చురుగ్గా సాగాయి. మధ్యాహ్నం 3 గంటల వరకు మందకొడిగా సాగింది. 4 గంటల నుంచి 6 గంటల వరకు మెల్లగా సాగింది. మేడ్చల్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా మొదలైంది. వివిధ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు ఏర్పాటు చేసి వెంటనే పోలింగ్ ప్రారంభమయ్యేలా చేశారు. మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. శామీర్‌పేట్ మండలం అలియాబాద్‌లో మహిళా ఓటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మహిళా ఉద్యోగులు విధులు నిర్వహించారు. అలియాబాద్ గ్రామంలో ఉమెన్ పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేయడంపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే తూంకుంట మున్సిపలిటీ పరిధి ఉప్పరిపల్లిలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

◆ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిర్వహణ అధికారులు అన్ని వసతులు కల్పించడంతో ఓటర్లు వసతుల మధ్య తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వీల్‌చైర్, వారిని ఇంటి నుంచి తీసుకువచ్చి తిరిగి వదిలి పెట్టేందుకు వాహనాలను ఏర్పాటు చేయగా వృద్ధులు, వికలాంగులు ఓటు వినియోగించుకున్నారు. గర్భిణులు, బాలింతల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి వెయ్యి మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో గతంలో కంటే పోలింగ్ కేంద్రాలు పెరగడంతో ఓటర్ల బారులు తీరకుండా 10 నిమిషాల్లో ఓటు వేసి తిరిగివెళ్లారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది.

పోలీసు అధికారుల సందర్శనలు..

ఎదులాబాద్ కేంద్రాన్ని రాచకొండ సీపీ తరుణ్ జోషి, ఘనాపూర్ పోలింగ్ కేంద్రాన్ని మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజ సందర్శించారు. పోలింగ్ కేంద్రాలను రాజచకొండ, సైబరాబాద్ పోలీసులు ఏసీపీలు, డీసీపీలు, ఉన్నతాధికారులు, ఎన్నికల అధికారులు పర్యవేక్షించారు. ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

మల్కాజిగిరి పార్లమెంట్‌లో పెరిగిన పోలింగ్

సాక్షి, మేడ్చల్ జిల్లా: దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గంగా.. మినీ భారత్‌గా పిలువబడే మల్కాజిగిరిలో పోలింగ్ శాతం పెరిగింది. గత రెండు పర్యాయాల్లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన ఓటింగ్ శాతం సరళిని పరిశీలిస్తే.. సోమవారం జరిగిన ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగినట్లు తెలుస్తోంది. గతంలో 2014 పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో 50.71 శాతం పోలింగ్ నమోదు కాగా, 2019 ఎన్నికల్లో 49 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది.

మల్కాజిగిరి పార్లమెంట్ మొత్తం 50.12 శాతం

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ ముగియనున్న గంట సమయానికి ముందు అంటే.. సాయంత్రం 5 గంటల వరకు 46.27 శాతం మల్కాజిగిరి పార్లమెంట్ మొత్తం 50.12 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. రూరల్ ప్రాంతమైన మేడ్చల్, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అత్యధికంగా పోలింగ్ శాతం నమోదు కాగా, మల్కాజిగిరి, ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్లలో తక్కువగా ఓటింగ్ శాతం నమోదైంది. పోలింగ్ సరళిని కలెక్టరేట్ నుంచి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి గౌతమ్ పర్యవేక్షించారు.

ఓటేసిన కలెక్టర్ గౌతమ్

సాక్షి, మేడ్చల్ జిల్లా: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతమ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శామీర్‌పేట మండలం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో సోమవారం ఉదయం 7.30 గంటలకు ఆయన ఓటు వేశారు.



అంతాయిపల్లిలో ఓటు వేసిన
కలెక్టర్ గౌతమ్ పోట్రు



ప్రతాపసింగారంలో
జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి



జవహర్‌నగర్‌లో గాయంతో
ఓటు వేసేందుకు..



జవహర్‌నగర్‌లో ఓటును
వినియోగించుకున్న వృద్ధుడు



చెంగిచర్లలో ఓటు హక్కును
వినియోగించుకున్న సుభాష్‌గౌడ్



గౌతంనగర్‌లో ఓటర్ సరళిని పరిశీలిస్తున్న
మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

కాంగ్రెస్‌పై బీజేపీ నాయకుల ఫిర్యాదు



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని 75వ నంబర్ పోలింగ్ స్టేషన్‌లో సిబ్బంది కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేశారని ఆ పోలింగ్ స్టేషన్‌లో రీపోలింగ్ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు తహసీల్దార్ శైలజకు ఫిర్యాదు చేశారు. పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉన్న 75వ నంబర్ పోలింగ్ స్టేషన్‌లో చేతికి సిరా పెడుతున్న సిబ్బంది సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టుకుని ఉర్దూలో రాతలు రాసుకుని కాంగ్రెస్‌కు ఓటు వేసే విధంగా ప్రచారం చేసి ప్రభావితం చేశారని, ఆ పోలింగ్ సెంటర్‌లో రీపోలింగ్ నిర్వహించి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, నాయకులు సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మేడ్చల్‌లో ఓటింగ్ శాతం ఇలా..

- పార్లమెంట్‌లో 57.02 శాతం

మేడ్చల్: పార్లమెంట్ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంలో ఓటింగ్ 57.02 శాతం నమోదైంది. గత అసెంబ్లీ ఎన్నికల కంటే ఓటింగ్ శాతం తక్కువగా నమోదైంది. అసెంబ్లీ ఎన్నికల్లో 62.24 పోలింగ్ శాతం నమోదు కాగా పార్లమెంట్ 57.02 శాతం ఓటింగ్ నమోదైంది. మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ గంటగంటకూ పెరిగింది. మేడ్చల్ నియోజకవర్గంలో ఉదయం 9గంటలకు 8.1 శాతం, 11గంటలకు 17.84 శాతం, ఒకటి గంటలకు 34.9శాతం, 3 గంటలకు 42.6శాతం, సాయంత్రం 5గంటలకు 52.12శాతం నమోదైంది.

మండలాల్లో..

కీసర మండలంలో 73 శాతం మంది ఓటర్లు తమ ఓటు వినియోగించుకున్నారు. కీసర మండలం పది గ్రామ పంచాయతీల్లో 28,759 మంది ఓటర్లకుగాను 21,179 మంది ఓటు వినియోగించుకున్నారు. మూడు చింతలపల్లి మండలంలో 80.87శాతం, శామీర్‌పేట్ మండలంలో 68.54శాతం, నమోదైంది. ఘట్‌కేసర్ మండలంలో 57.84 శాతం పోలింగ్ నమోదైంది. 41,952 ఓటర్లు ఉండగా 24,268 ఓటర్లు ఓటు వినియోగించుకున్నారు. మేడ్చల్ మండలంలో 61.81 శాతం పోలింగ్ నమోదైంది.

కార్పొరేషన్‌లలో...

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో 56,457మంది ఓటర్లలో 51.4శాతం ఓటింగ్ నమోదైంది. బోడుప్పల్‌లో 97,293 ఓటర్లుండగా 53,242మంది తమ ఓటు వినియోగించుకోగా 54.72 శాతం ఓటింగ్ నమోదైంది. జవహర్‌నగర్‌లో 47.65 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం 87,112 మంది ఓటర్లకు గాను 41,507మంది ఓటును వినియోగించుకున్నారు

మున్సిపాలిటీలలో..

ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో 58.12 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 29,670 మంది ఓటర్లుండగా 17,348 మంది ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. తూంకుంట మున్సిపాలిటీలో 59.58శాతం నమోదైంది. పోచారం మున్సిపాలిటీలో 55.26 శాతం ఓటింగ్ నమోదైంది. 29,797 మంది ఓటర్లకు గాను 16,468 మంది ఓటు వినియోగించుకున్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో 56.01 శాతం ఓటింగ్ నమోదైంది. 41,138మంది ఓటర్లకు 25,284 మంది ఓటు వినియోగించుకున్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో 19,666 మంది ఓటర్లకు 51.65 శాతం ఓటింగ్ నమోదైంది. నాగారం మున్సిపాలిటీలో మొత్తం 53,001 మంది ఓటర్లు ఉండగా 28,109(53.3 శాతం) ఓటర్లు, దమ్మాయిగూడ మున్సిపాలిటలో 46,726 ఓటర్లకుగాను 24,774 ఓటును వినియోగించుకున్నారు. 53.2 శాతం నమోదయ్యింది.

విజయలక్ష్మి కుటుంబాన్ని ఆదుకుంటాం

ఉప్పల్: ఓటు వేసేందుకు వచ్చి మృతి చెందిన విజయలక్ష్మీ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్‌లో భాగంగా సోమవారం ఓటు వేయడానికి వచ్చిన విజయలక్ష్మీ ఓటు వేసిన తర్వాత గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఓట్ల తొలగింపుపై నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న రాంపల్లిదాయర
జేఎన్ఎంయూఆర్ కాలనీ వాసులు

కీసర: రాంపల్లిదాయర గ్రామ పంచాయతీ పరిధిలోని జేఎన్ఎంయూఆర్ కాలనీలో నివాసం ఉంటున్న తమను ఓటరు జాబితా నుంచి కావాలనే తొలగించారని సోమవారం జేఎన్ఎంయూఆర్‌కాలనీకి చెందిన కొంతమంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 నెలల క్రితం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో సైతం తాము ఓట్లు వేసామని, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు వినియోగించుకుందామని సోమవారం రాంపల్లిదాయర పోలింగ్ కేంద్రానికి వస్తే ఓటరు లిస్టులో తమపేర్లు గల్లంతు కావడంతో తాము కంగారు పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 275 మంది వరకు ఓటరు లిస్టులో నుంచి కావాలనే పేర్లను తొలగించారని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. స్థానిక నేతలు కొంత మంది వారికి మద్దతు తెలిపారు.

బాలుడి అదృశ్యం



సదుల రమేశ్(ఫైల్)

మేడ్చల్‌రూరల్: ఇంటి వద్ద ఆడుకుంటున్న వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గౌడవెల్లిలో గ్రామంలో కొంతకాలంగా నర్సమ్మ–నర్సింహులు తమ ఇద్దరు కుమారులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈ నెల 10వ తేదీన ఉదయం నర్సమ్మ తన భర్త పెద్ద కుమారుడితో కలిసి పనికి వెళ్లగా చిన్న కుమారుడు సదుల రమేశ్(15)ఇంటి వద్దే ఆడుకుంటున్నాడు. పని ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా కుమారుడు రమేశ్ కనిపించకపోవడంతో చుట్టుపక్కల, బంధువులు ఆచూకీ కోసం ప్రయత్నించినా దొరకకపోవడంతో మేడ్చల్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఎల్లంపేట్‌లో సెల్ ఫోన్లను బద్రపరుచుకున్న సిబ్బంది



అలియాబాద్‌లో ఉమెన్ పోలింగ్ కేంద్రం



మేడ్చల్‌లో ఓటు వేయడానికి మహిళతో వెళ్తున్న వృద్ధుడు



నాగారం మున్సిపాలిటీలో ఓట్లు వేసేందుకు
పోలింగ్‌స్టేషన్ వద్దకు వీల్‌చైర్‌లో వస్తున్న వృద్ధుడు



ఎన్ఎఫ్‌సీనగర్‌లో పోలింగ్ కేంద్రం వద్ద సందడి



ఎదులాబాద్‌లో బారులు తీరిన ఓటర్లు